
# మబ్బుతెర



— 'రాధ'

వాతావరణం చాలా ప్రశాంతంగా ఉంది. ప్రశాంతతకి, పరిశుభ్రతకి మారు పేరుగా కాలేజీ ఆవరణ చక్కగా ఉంది. సరిగ్గా మూడు గంటలు అయింది. అంతసేపు ఉన్న ప్రశాంతత చెదరి పోయింది. క్లాసుల్లోంచి బిలబిలమంటూ గ్రౌండులోకి వచ్చారు విద్యార్థులు, విద్యార్థినులు. గుసగుసలు, కేరింతలు, నవ్వులు, చర్చలు—ఏమిటో ఏదీ సరిగ్గా అర్థం కాకుండా గందరగోళంగా ఉంది.

బి. ఎ. ఫైనలియర్ క్లాసు పూర్తవడంతో బయటపడిన లెక్చరర్ రాజ్యలక్ష్మి క్లాసు బయటికి వచ్చేస్తూ ఎందుకో వెనక్కి తిరిగింది.

"ఆఁ! రాధా! ఏమిటి చాలా ఆశ్చర్యంగా ఉంది. నువ్వు వక్తృత్వపు పోటీలో పేరివ్వలేదట. నువ్వులేకుండా పోటీ ఏమిటే? ఇప్పుడు కూడా మించిపోయిందేమీ లేదు. నీ పేరు కూడా వేస్తాను-సరేనా" అంది.

వద్దు "మేడమ్! నా కెందుకో పాల్గొనాలని లేదు. పోటీ! [illegible]

అంది అతి వినయంగా.

"పోనీలే.నీకిష్టంలేకపోతేసరే" అంటూ స్టాఫ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది భాగ్య లక్ష్మి.

రాధ స్నేహితురాలితో కలిసి కాంటీన్ వైపు నడిచింది. రాధని వక్తృత్వపు పోటీలో చేరమని ఒకటే గొడవ. రాధ లేకపోతే అబ్బాయిలు ప్రయిజ్ కొట్టేస్తారని, వాళ్ళకి పట్ట పగ్గాలుండవని వీళ్ళ భయం.

రాధ స్నేహితురాలు సుధ సందేహంగా రాధ నిరాకరణకి కారణం అడిగింది.

"అదికాదు సుధా! నీకు తెలుసుగా నా మెంటాలిటీ. నేను మాట్లాడేది ప్రతిదీ ఆచరించదగ్గదై ఉంటుంది. ఆచరించ గలిగితేనే నేను కమిట్ అవుతాను. ఈ రోజు టాపిక్ నీకు తెలుసుగా—'వరకట్నం' ని పేదమని వాదించవచ్చు. తీసుకోవడం తప్పని చెప్పవచ్చు. కానీ ఏం చెప్తామంటావు? వరకట్నం పుచ్చుకోవడం అన్యాయం అని—అంతేనా? చెబుతాను. చప్పట్లు కొట్టించుకుంటాను. ప్రయిజ్ ఇస్తారు. కానీ, ఈ రోజు అరగంట నేను నేను చెప్పిన దానిని ఆచరించే వాళ్ళెవరు?

అబ్బాయిల సంగతి అలా ఉంచు. ఆడపిల్లల తల్లిదండ్రులుమాత్రం ముష్టి నష్టం వత్తేనా కట్నం ఇస్తామని అనే వారే. అందుకే మన ఉపన్యాసం నో యూజ్. ఆదర్శాలు కూడా ఆచరణ యోగ్యం కావాలికదా! అందుకే నా కిష్టం లేదు.

అబ్బ! మాటల్లో అప్పుడే 3—50 గంటలు అయింది 4 గంటలకు కదూ, రండి ఆడిటోరియంకు పోదాం."

* * *

చక్కగా అలంకరింపబడిన ఆడిటోరియం. రంగుల మేళవింపుతో రానున్న నిశాసుందరికి ఆహ్లాదం కలిగించేలా విద్యార్థుల, విద్యార్థినుల కేరింతంతో వాతావరణం నిండుగా, హాయిగా ఉంది. అందరూ ఆసీనులయ్యారు.

ప్రార్థనాగీతంతో ప్రారంభించారు కార్యక్రమాన్ని ప్రిన్సిపల్‌గారు. అందరికీ స్వాగతం పలికి పోటీ ప్రారంభించారు.

ఒక్కొక్కరే ఉపన్యాసం ఇస్తున్నారు. ఆడపిల్లలు ముందు. అందరూ వరకట్నం పుచ్చుకోవడం తప్పని, అందుకు ఆడపిల్లలందరూ ఒకటై కట్నం పుచ్చుకొనే వాళ్ళను చేసుకోకూడదని, అలా చేస్తే కొన్నాళ్ళకి వరకట్నం బాధ తప్పుతుందని అంటూ అభిప్రాయపడ్డారు, అబ్బాయిల పెళ్ళికూతల. మధ్య.

ఇక అబ్బాయిల వంతు వచ్చింది. అబ్బాయిలలో కొంతమంది కట్నం పుచ్చుకుంటే తప్పులేదనీ, ఇచ్చిన వాళ్ళ వద్ద పుచ్చుకోవచ్చని, మరీ బెట్టుచేయ కూడదని గోడమీద పిల్లి వాటంగా చెప్పారు. సుధీర్, బి. ఎ. ఫైనలియర్ స్టూడెంట్ మాత్రం ఉపన్యాసం దంచే శాడు, వరకట్నం మన ప్రజలకు పట్టు కున్న పెద్ద రోగం అని వరకట్నం ఎందుకు? నేటి సమాజంలో పురుషుని తోబాటు అన్ని రంగాలలో ముందుకు వచ్చే స్త్రీ తనతో సమానంగా ఉన్నప్పుడు వరకట్నం పుచ్చుకోకూడదనీ, అది పుచ్చుకోవడం మగతనానికి తలవంపని, చదువుకున్న యువకులు వరకట్నం నిషేధించాలని, అప్పుడే మన సంస్కారం బయటపడుతుందని—ఓ! కావలసినన్ని ఆదర్శాలు ఆ అరగంటలో కరతాళ ధ్వనుల మధ్య వల్లించేశాడు. ఫస్ట్ ప్రయిజ్ కొట్టేశాడు.

అతని స్నేహితులు తెగ పొగిడేస్తున్నారు.అందులో ఒకడు "ఒరేయ్! సుధీర్ బలేగా దంచేశావు. కానీ, అన్యాయంరా! నిన్ననే కదరా అన్నావు నీకు ఏదో 50 వేల కట్నంతో సంబంధం వచ్చిందని?" అన్నాడు.

"అది అంతేలేరా, బ్రదర్. ప్రయిజ్ రావాలంటే అలాగే మాట్లాడాలి. సంఘంలో విలువ పొందడానికి కొంత నటన కూడా అవసరం, బ్రదర్" అన్నాడు ఏదో గొప్ప విషయం చెబుతున్నట్టుగా.

"ఊఁ రండిరా! మీ అందరికీ కాఫీ నీళ్ళు పోయిస్తా. లేకపోతే వదిలేటట్టు లేరు" అంటూ కాంటీన్‌కి వెళ్ళారు.

* * *

పరశురామయ్య, పార్వతమ్మల ఏకైక పుత్రిక రాధ. అందాల రాశి. తల్లిదండ్రుల గారాబాలకు ఏకైక వారసురాలు. పరశురామయ్య గారిలాగే చేయగలిగినదే మాట్లాడుతుంది. కాలేజీలో జరిగే ప్రతి విషయం వారి ఇంట్లో రాత్రి వినోద కాలక్షేపం. అలాగే నాటి పోటీ గురించి, సుధీర్ దంచిన ఆదర్శాలను గురించి చెప్పింది. కానీ, ఆచరించలేని ప్రతివాడు ఈ ఉపన్యాసాలెందుకో అంటూ తన అభిప్రాయం వెలిబుచ్చింది.

బి. ఎ. పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. అప్పట్నించో బి. ఎ. పాసయిన రాధకు వెంటనే ఉద్యోగం దొరికింది. ఆ తల్లిదండ్రులు కుమార్తె వివాహానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

అందరిలాగే రాధకు కూడా పెళ్ళి చూపుల తంతు నిశ్చయ మయింది. అనుకున్న సమయానికి రానే వచ్చారు పెళ్ళివారు. పెళ్ళికూతురిని తీసుకు వచ్చారు. పెళ్ళికొడుకుని చూసి నిర్ఘాంత పోయింది రాధ. మనసులోనే 'సుధీర్' అనుకుంది. ఇష్టంలేకపోయినా తప్పని సరిగా కూర్చుంది. పెళ్ళివారు వెళ్ళి పోయారు.

పిల్లనచ్చిందనీ, ఏభయి వేలు కట్నం చాలనీ కబురు పంపారు.

"నాన్నగారూ! నా కీ పెళ్ళి ఇష్టం లేదు" అంది రాధ.

రాధ మాటకు తిరుగుండదని తెలిసిన పరశురామయ్యగారు కట్నం ఇచ్చుకోలే మని చెప్పి విరమించుకున్నారు.

రోజులు గడుస్తున్నాయి. ఇలా ఉండగా కృష్ణ అనే వ్యక్తితో రాధ వివాహం నిశ్చయమైంది.

రాధాకృష్ణుల దాంపత్యం ఎంతో ఆదర్శవంతమైనది. చిలకా గోరింకల్లా ఉంటున్నారు. ఇద్దరూ ఉద్యోగం చేసుకుంటూ హాయిగా ఒకరి అభిరుచులలో ఇంకొకరు ఏకీభవిస్తూ కాలం గడుపుతున్నారు.

ఒక రోజు రాధతో "ఈ రోజు నా ఫ్రెండుని పిలిచానోయ్ గెస్టుగా" అన్నాడు కృష్ణ. ఆ నాటి సాయంత్రం పర్మిషన్ తీసుకొని ముందుగానే వచ్చి తయారయింది. భర్త రాకకోసం ఎదురు చూస్తూ ఉంది.

భర్తతో వచ్చిన వ్యక్తిని చూసిన రాధ "హలో, సుధీర్ నువ్వా" అంది.

"రాధా!" అన్నాడు సుధీర్.

ఆశ్చర్యపోవడం కృష్ణ వంతయింది "ఇదేమిటి, మీ ఇద్దరికీ పరిచయం చేద్దామనుకుంటే. మీరు పరిచయస్తులేనా?" అన్నాడు.

"కృష్ణా! సుధీర్, నేను క్లాసుమేట్స్. అంతేకాదు, నన్ను చేసుకుందుకు ముందు కొచ్చి కట్నం కుదరక విరమించుకున్న వాడు. ఇంతకీ, సుధీర్, ఎంత కట్నం పుచ్చుకున్నావేమిటి?" అంది జోక్‌గా!

"నీకు చెప్పలేదు కదూ, రాధా! ఏభై వేల కట్నం, అందం అన్నీ ఉన్న అమ్మాయిని వరించాడులే, లక్కీ ఫెలో" అన్నాడు కృష్ణ.

"అదంతా ఎందుకులే, రాధా! మనం అంతా స్నేహితులం. కృష్ణ తన భార్యని గురించి గొప్పగా చెబుతుంటే నిన్ను



మీదాంపత్యాన్ని. కృష్ణ అదృష్టవంతుడు. ఇక మన కుటుంబాల మధ్య 'స్నేహం పెరగాలి'' అన్నాడు. సరదాగా గడిచి పోయింది నాటి సాయంసంధ్య.

* * *

"హలో, సుధీర్! నీకో శుభవార్త" అన్నాడు ఆఫీసులోకి వస్తున్న సుధీర్‌తో కృష్ణ.

"ఏమిటోయ్! బలే హుషారుగా ఉన్నావు. ఏమిటి సంగతి?''

"మేం త్వరలో తండ్రి కాబోతున్నాం'' అన్నాడు గర్వంగా. "అయితే, ఇకనేం! మంచి పార్టీ ఉండన్నమాట! చెల్లెమ్మను వదలిపెట్టకూడదు' అంటూ స్నేహితుని ఆనందంతో పిలువంచుకున్నాడు సుధీర్.

సాయంత్రం సుధీర్, కృష్ణలు కలిసి వచ్చారు. రాధ సిగ్గుతో తల వంచుకొంది. సునీతను కూడా రమ్మని అందరం కలిసి సినిమాకు పోదాం అన్నాడు హుషారుగా సుధీర్.

ఇంటికి ఫోన్ చేస్తే పనివాడు తీసుకున్నాడు.

"ఏరా! అమ్మగారు లేరా! క్లబ్బుకి వెళ్ళారా! సరే! ఏమిటీ—కారు తీసుకు వెళ్ళారా! సరేలే. వాయర్‌తో చెప్పు రాత్రి భోజనానికి రా'' అని అంటూ రిసీవర్ పెట్టేశాడు.

"అదేమిటి, సుధీర్, సునీత నీతో చెప్పకుండా క్లబ్బుకి వెళ్ళడం, అయినా—నాకు తెలీక అడుగుతాను? నిన్ను లక్ష్యపెడుతుందా'' అంటూ సందేహంగా అన్నాడు కృష్ణ పబ్లిక్ బూత్ నుండి వస్తూ.

"అదో కథలే, కృష్ణా. ఇప్పుడు కాదు. తిరిగి చెబుతాను. అందుకే మీ దాంపత్యం చూస్తే నాకు ఆనందం. రాధని చూస్తే గౌరవం. పోనీ. మంచి మూడ్ పాడు చేసుకోవడం దేనికి? మనం పోదాం'' అన్నాడు.

సినిమాకి వెళ్ళినా సుధీర్ అన్యమనస్కంగానే ఉన్నాడు. తరవాత వెళ్ళిపోయాడు.

* * *

కృష్ణ, సుధీర్‌లకు రహస్యాలు లేవు. సుధీర్‌తో మునుపటి ఉత్సాహం లేదు. కృష్ణ, రాధలతోనే కాలం గడుపుతున్నాడు. కృష్ణతో ఓసారి—"ఏమిటోరా! సునీత నాకు అర్థం కావడం లేదు. నిజం చెప్పాలంటే 40 వేలకు నన్ను కొనుక్కుందేమో. నేను పూర్తిగా అమ్ముడు పోయాను. ఏమిటన్నా ఎదిరింపు, క్లబ్బులు, డాన్సులు—ఒకటేమిటి, వేల తప్పిందని నేను ఎంత సంతోషపడ్డానో, పిల్లలు పుడితే అందం పోతుందట. నిజంగా ఇల్లు కాదు 'హోటల్ అనుకో'' అంటూ బాధపడ్డాడు.

"దిగులుపడకు, సుధీర్. సునీత డబ్బుతో పిచ్చిగా ప్రవర్తిస్తోంది. ఇంతకీ పిల్లల విషయం ఏముంది?''

"ఎలాగో ఒప్పించానులే. అయినా, ఈ విషయాలు రాధకు చెప్పకు. దిగులుపడుతుంది'' అన్నాడు.

"నువ్వేం అనుకోకపోతే...'' అంటూ ఆగాడు కృష్ణ.

"ఏమిటిరా?''

"రాధ నిన్న చెప్పింది. నీతో చెప్పవద్దంది కూడా. సునీత రాధ వాళ్ళ మేనేజరు కారులో ఎక్కడికో వెళ్ళడం చూసిందిట. రాధని చూడనట్లే వెళ్ళిందట'' అన్నాడు.

"నేనూ విన్నానురా! అయితే, రాధకి కూడా తెలుసునన్న మాట. అయినా, ఇలాంటివి తెలియకపోవడమేమిటి? వస్తే ఉంటా'' అంటూ కదిలాడు.

* * *

క్లబ్బు ఏనవర్సరీకి సుధీర్‌ని కూడా రమ్మంది సునీత. సునీతని నిరుత్సాహపరచడం ఇష్టంలేక సరే నన్నాడు.

వెళ్ళాక అందరూ సునీతని, సుధీర్‌ని ఆహ్వానించారు. ఇంతలో మదన్ వచ్చి తను మేనేజరునని పరిచయం చేసుకొని—"మీరూ వచ్చారే! ఏదో విశేషముంది. అయినా, మరీ ముడిగట్టుకోకండి. సొసైటీతోబాటు మనం కూడా మారుతూ సోషియల్‌గా ఉండాలి'' అంటూ "కమాన్, సునీతా'' అన్నాడు.

వెంటనే సునీత మదన్‌తో డాన్సులో చేయి కలిపింది. సుధీర్‌కు ఒక్కసారి భూమి కంపించినట్లయింది. రాత్రి 11 గంటలకు సునీత 'పోదాం' అనగానే లేచాడు సుధీర్.

కారు స్పీడుగా వెడుతూంది. "సునీతా, నేను నిన్ను ఎప్పుడూ కష్టపెట్టలేదు. నీ ఆనందానికి అడ్డు రాలేదు. కానీ, మరీ అంత విచ్చలవిడిగా...ఛ ఛ...చెప్పడానికే సిగ్గుగా ఉంది. సోషియల్‌గా ఉండడ




మంటే అందరితో కలుపుగోలుగా ఉండాలి. ఆదర్శయువతి లక్షణం అది. కాని, సోషియల్ అంటూ మువ్వసుకున్నట్లు అడ్డమైన వాళ్ళతో షికార్లు! అబ్బ...ఆ మదన్‌తో డాన్స్ అదీ నేనుండగా...

నా కిష్టం లేదు, సునీతా! ఇన్ని రోజులు భరించాను. నువ్వు ఒట్టి మనిషివి కాదు. రెస్టు కావాలి. కొన్ని రోజులు క్లబ్బులూ అవీ మానెయ్యి" అన్నాడు.

"సుధీర్! ఏమిటి ఊహా లేదో హితోపదేశం మొదలెట్టావు. అయినా, నేను రాధలా వంటా వార్పూ చెయ్యడం లేదనేగా? నాకేం ఖర్మ. నేనేం ఊరకే వచ్చా ననుకున్నావా? పదివేలు — తెలుసుగా. ఆఖరికి ఇంట్లో సామాను ఫ్రిజ్‌తో సహా నా డబ్బుతో కొన్నదే. అయినా, తప్పేముంది. స్పెషియల్‌గా ఉంటే" అంటూ ఇల్లు రాగానే పైకెళ్ళి పోయింది.

సుధీర్ మరీ దిగులుగా ఉంటున్నాడు. సునీతా, సుధీర్‌లకు రోజూ వాదోప వాదాలే.

* * *

రాధ, కృష్ణలకు కవిత పుట్టింది. ఇద్దరి అనురాగానికి అనుగుణంగా పెరుగు తూంది. కవిత పుట్టిన కొన్ని రోజులకు సునీతకు ఆడపిల్ల పుట్టింది. అనిత అని పేరు పెట్టుకొన్నారు.

'మమీ', 'డాడీ' అని తెచ్చి పెట్టుకున్న సంస్కారాల మధ్య, ఆయా చేతులలో పెరుగుతూంది అనిత.

కవిత తల్లిదండ్రుల ఆలనా పాలనలో చక్కగా పెరుగుతూంది.

రోజులు, నెలలు గడిచిపోతున్నాయి. చెట్లు ఆకులు రాల్చి మళ్ళీ చిగురులు తొడుగుతున్నాయి. కవిత, అనితలు స్కూల్లో చేరారు. ఇద్దరూ ఇట్టే స్నేహితులయ్యారు. అనితలో అహం, డబ్బున్న తీవి గోచరిస్తాయి. కవితలో వినమ్రత, సంస్కారం ఉట్టిపడతాయి.

కవితని రాధ దిగబెడుతుంది. అనిత కారులోనే వస్తుంది.

ఒక రోజు ఉదయం అనిత కారుకేసి చూసి—"మమ్మీ ఈ రోజు నువ్వు దిగబెట్టు" అంది.

"అదేంటి? నాకు పనుంది. అయినా, చక్కగా కారులో వెళ్ళు. సారీ, బేబీ" అంటూ వెళ్ళిపోయింది.

ఆ పసి హృదయం చిన్నబోయింది. ఇది చూస్తున్న సుధీర్— "ఏమమ్మా, ఈ వేళ కొత్తగా అడుగుతున్నావు" అన్నాడు.

"అది కాదు, డాడీ! కవితనేమో రోజూ ఆంటీ దిగబెడుతుంది. సాయంత్రం అంకుల్ తీసుకు వెడతాడు. దానికి బలే గర్వం, నాన్నగారూ. ఈ రోజు మమ్మీని రమ్మంటే రావంటుంది అంది" ముద్దుగా.

ఆ పసి హృదయం ఎటువంటి పిల్లలా తను తల్లిదండ్రులతో కలిసి వెళ్ళాలని ఉబలాట పడుతుంది. కాని, పాపం, ఆ పిల్లకేం తెలుసు—ఈ హై సొసైటీలో ఆప్యాయతలకన్నా అహం, అధికారం ఎక్కువ గొప్ప అని!

సుధీర్ వెంటనే— "నేను తీసుకు వెడతానమ్మా. సాయంకాలం నాకోసం చూస్తుండు. నేనే వస్తాను" అన్నాడు.

* * *

సునీత ఎక్కడికో వెడుతున్నట్లుంది.

"సునీతా! ఎటో బయలుదేరిన ట్లున్నావు. ఈ రోజు కవిత పుట్టిన రోజు వెళదాం అన్నావుగా!"

"అయినా, మొన్న మనం పిలిచినప్పుడు రాలేదుగా. మనం ఎందుకు వెళ్ళాలి" అంది. "అయినా, అనితని నాకు దూరం చేయాలని చూస్తున్నారు. అనితని కూడా నాతో క్లబ్బుకు తీసుకు వెడు తున్నా" అంది.

"సునీతా! అనవసరంగా రెచ్చగొట్టకు. నువ్వెలా తిరిగినా నాకనవసరం. అనితని పాడు చెయ్యకు. అభం, శుభం తెలియని పిల్ల. అయినా, పిల్లల తల్లి అంటే నామోషి కదా! ఒంటరిగానే వెళ్ళు," అన్నాడు సుధీర్ కోపంగా!

కోపంతో టకటకలాడించుకుంటూ వెళ్ళి పోయింది కారులో సునీత.

కవిత సాంగత్యం వల్ల, అనిత కూడా వినమ్రత, సదసదీ అలవరుచుకుంది. అనితని చూసుకుంటూ సునీతని మరిచిపోగలుగు తున్నాడు.

కాని, అనిత బాధ్యత కూడా లేకుండా సునీత విచ్చలవిడిగా తిరుగుతూంది. మదన్‌తో తిరుగుళ్ళకు లెక్కేలేదు. మదన్, సుధీర్ ఉండగానే ఇంట్లోకి వస్తున్నాడు. తాగిన మైకంలో విష్ చేయాలని కూడా తోచడంలేదు మదన్‌కు.

సుధీర్‌కు తల కొట్టేసినట్లు ఉంది. ఆఫీసులో అందరూ సుధీర్ వెనకే సునీతని గురించి, సుధీర్ అసమర్థత గురించి అసభ్యంగా మాట్లాడుతున్నారు.

ఆఖరికి 'కట్నం' బాబూ! డబ్బుకోసం చేసుకుంటే అంతే, ఇలాంటి మాటలు పరిపాటై పోయాయి.

కృష్ణతోనూ, రాధతోనూ ఇది చెప్పుకుని బాధపడ్డాడు. సునీతను మార్చడానికి ప్రయత్నం చెయ్యసాగాడు.

* * *

సునీత, సుధీర్ ఇంట్లోనే ఉన్నారు ఆ రోజు. కవితని తీసుకొని రాధ వచ్చింది. అనిత, కవిత ఆటల్లో మునిగిపోయారు. సునీత రాధని చూసి "పిలవకుండానే వచ్చారు. ఏదో విశేష ముంది" అంది.

రాధ ఏమీ పట్టించుకోకుండా "సుధీర్ లేడా" అంది.

"ఏం? !"

"కావాలి!"

అంతలో సుధీర్ వచ్చి— "రాధా, వచ్చావా! రా!" అంటూ తన గదిలోకి తీసుకు వెళ్ళాడు. చాలాసేపు నవ్వులు, మాటలు. సునీతకి అరికాలి మంట నెత్తికెక్కింది.

తరవాత కవితని రాధని సుధీర్ కారులో డ్రాప్ చేసి వచ్చాడు.

"సుధీర్!"

"ఏమిటి!"

"రాధ ఎందుకొచ్చింది? పతివ్రత, ఆదర్శ గృహిణి అన్నావు— ఇదేనా! ఆ నవ్వులు, మాటలు, అయినా, కృష్ణకి తెలుసా?"

..."సొసైటీతో మారాలిగదా. కృష్ణ కింకా తెలీదు. నీకన్నా నయం. నేనున్నా తిరుగుతావు నువ్వు" అంటూ వెళ్ళి పోయాడు.

రాధకోసం రాధ ఆఫీస్‌కి వచ్చాడు సుధీర్. సుధీర్‌ని చూసి బయలుదేరింది రాధ. రాధ, సుధీర్‌లు బయటకు వెళ్ళడం మదన్ ( మేనేజర్ ) చూశాడు. మెల్లిగా వార్త అందించాడు సునీతకి.

సునీతకి సుధీర్ మీద అనుమానం మొదలయింది. ఇంతవరకూ సుధీర్ అంటే గట్టి నమ్మకం. 'ఏమిటి సుధీర్ ఇలా మారిపోయాడా' అనుకుంది.

ఇంట్లోకి అడుగు పెడుతూనే సుధీర్ ఫోనులో ఎవరితోనో మాట్లాడడం చూసింది. చప్పుడు చేయకుండా వింది. ఈ మధ్య సుధీర్ ప్రతి కదలిక పరీక్షి స్తూంది.

"హలో, రాధా! ఆరు గంటలకే. ఏమిటీ ఫ్రెండ్ ఇంటికని చెప్పావా. సరే! నేనూ అలాగే చెబుతాను. ష్యూర్ — ఇదుగో వచ్చేస్తున్నాను" అంటూ పెట్టేశాడు.

డ్రెస్ వేసుకుని బయలుదేరాడు. సుధీర్ వెళ్ళిన అరగంటకు మదన్ వచ్చాడు. మదన్‌తోబాటు కారులో బయలుదేరింది. సమ్మా దారిలో రాధ ఇంటికి వెళ్ళమంది.

సునీత వెళ్ళేటప్పటికి కృష్ణ కవితకి ఏదో పాఠం చెబుతున్నాడు. సునీతని చూసి— "అరే! రండి! రండి! సుధీర్ రాలేదా" అంటూ పలకరించాడు.

"లేదండీ! రాధ లేదా" అంది.

"రాధా! ఫ్రెండు ఇంటికి వెళ్ళింది. కూర్చోండి వచ్చేస్తుంది" అన్నాడు.

"పిచ్చి కృష్ణా! నువ్వు రాధని అంతగా నమ్మబట్టే నిన్ను మోసగించింది" అంది.

"ఏమిటి మీ రనేది, రాధ నన్ను మోస గించడమా?"

"రాధ ఫ్రెండు ఇంటికి వెళ్ళలేదు. సుధీర్‌తో పార్కులో ప్రేమ పాఠాలు వల్లిస్తోంది. ముందుగా చెబితే జాగ్రత్త పడతారని వచ్చాను" అంది.

"సునీతా, రాధని గురించి నాకు తెలుసు. ఎప్పుడూ తప్పు చెయ్యదు. నాతో చెప్ప కూడని రహస్యా లేమి లేవు కూడా రాధకి" అన్నాడు గంభీరంగా.

"సరే, మీ ఇష్టం!" అంటూ లేచింది సునీత. కృష్ణ తనతో రావటం చూసి "మీ రుండండి" అంది కానీ, కృష్ణ రానే వచ్చాడు. కారులో మదన్ ఉండడం చూశాడు.

* * *

సునీతకి సుధీర్ మీద అనుమానం రోజురోజుకీ ఎక్కువయిపోయింది. క్లబ్బుకి కూడా వెళ్ళడం మానేసింది. సుధీర్ ప్రతి కదలికపై నిఘా వేసింది.

ఫోన్ కాల్ వచ్చింది. సుధీర్ ఫోన్ తీసుకొన్నాడు. సునీత వింటూంది.

"రాధా! ఏమిటి—సండేనా. టికెట్స్ రిజర్వ్ చేశావా? ఫస్ట్ షోకా? అప్సరా లోనా? తప్పకుండా వస్తాను. మరి కృష్ణ..." అంటూ ఆపాడు.

"ఫ్రెండ్స్ బలవంతం పెడితే వెడు తున్నానని అన్నావా? వెరీ గుడ్! 5—30 షార్ప్‌కు హోటల్ వద్ద ఉంటాను. ఓ. కే." అంటూ పెట్టేశాడు.

'అప్సరా! సినిమా' అంటూ పదే పదే అనుకుంది సునీత. 'ఎలాగయినా వీళ్ళిద్దర్నీ రెడ్ హాండెడ్‌గా పట్టుకోవాలి. కృష్ణకు చూపాలి. అప్పుడు కాని లోగం

## బంగారు బాటలు

అనుభవాల వెలుగులో ముందుకు పయనించే వ్యక్తి తప్పులు చేయడు. గతంలో నేర్చిన పాఠాలు భవిష్యత్తుకు బంగారు బాటలు.

—వెండెల్ ఫిలిప్స్

## కాలహరణం

కాలహరణం అన్నది మనం చేసే అన్ని దుబారా ఖర్చులలో అతి విలువైనది... దానికి ఖరీదు కట్టడం, ఆ నష్టం అంచనా వేయడం మనవల్ల కాదు.

—థియోఫ్రాస్టస్

కుదరదు' అని నిర్ణయించుకుంది.

అయిదున్నర గంటలకు డ్రెస్ చేసుకొని సుధీర్ వెళ్ళిపోయాడు.

ఆ ఇంట్లో ఎవరికి తోస్తే వాళ్ళు వెడతారు, వస్తారు.

సుధీర్ వెళ్ళిన అరగంటకి తనూ తయారై కారులో రాధ ఇంటికి వెళ్ళింది కృష్ణకోసం. ఇల్లు తాళం. పరేసనుకొని అప్పరాకి వెళ్ళి టిక్కెట్టు కొనుక్కొంది. మదన్ ధర్మమా అని సినిమా హాలులో అందరూ పరిచయమే. న్యూస్ రీల్ మొదలయింది. లోపలికి హడావిడిగా వెళ్ళింది. కళ్ళు మాత్రం తెగ వెతుకుతున్నాయి. ఏదో సాధించాలన్న విజయానికి చిహ్నంగా మొహం గంభీరంగా పెట్టుకొని వస్తున్న సునీత కాళ్ళకు బ్రేక్ పడ్డట్టు నిలబడిపోయింది.

సుధీర్ చేతులలో కవిత ఏదో చెబుతూంది. సుధీర్ కవిత బుగ్గ ముద్దు పెట్టుకొని నవ్వుతున్నాడు. సుధీర్ ప్రక్కనే కృష్ణ' కృష్ణ ప్రక్క రాధ— ఇద్దరూ ఏదో మాట్లాడుకుంటున్నారు.

ఇంతలో రాధ సునీతని చూసింది. "సుధీర్, మీ సునీత" అంది.

సుధీర్ లేవకుండా "సునీతా రా! రా! సీటు ఖాళీగానే ఉంది. ఒక్కర్తివే కేనా" అన్నాడు సౌమ్యంగా.

సునీత మొహంలో గాంభీర్యం సడలిపోయింది. తల తిరిగిపోతూంది. వెంటనే వెనక్కి తిరిగి బయటకు వచ్చేసింది.

రాధ, కృష్ణ సుధీర్ వైపు తిరిగి, "సుధీర్!" అన్నారు ఒక్కసారి.

"ఏమిటి?" అన్నాడు.

"నువ్వు వెళ్ళు. సుధీర్. సునీతని చూస్తే చాలా షాక్ తిన్నట్టుంది. వెళ్ళు, ఎందుకైనా మంచిది" అన్నాడు కృష్ణ.

"సరే, రేపు కలుస్తాను" అంటూ వచ్చేశాడు. సుధీర్ ఇంటికెళ్ళేసరికి సునీత సోఫాలో పడుకుని ఏమిటో శూన్యంలోకి చూస్తూంది. అనిత తండ్రిని చూడగానే డాడీ! మమ్మీ నాతో మాట్లాడడంలేదు. "పెడితే బయటకు పొమ్మంది, అంటూ, ఏడ్చింది. "నువ్వు ఊరుకో, తల్లీ. మమ్మీకి ఒంట్లో బాగాలేదు—అంతే" అంటూ సునీత గదిలోకి వెళ్ళాడు. సుధీర్ రాకనే గుర్తించలేదు సునీత. కనుకొలకు ల్లోంచి నీరు కారుతూంది తదేకంగా.

చల్లని స్పర్శకి తత్తరపడి ప్రక్కకు తిరిగింది. సుధీర్ తన్నే తదేకంగా చూస్తూ కూర్చున్నాడు నుదుటిని నిమురుతూ.

ఏమిటో అయోమయంగా చూసి సుధీర్ చేతులలో వాలిపోయింది సునీత.

సుధీర్ సునీతని హృదయానికి హత్తుకున్నాడు. సునీత వెక్కి వెక్కి తల పైకెత్తి ఏదో చెప్పబోయింది. సుధీర్ పెదవులు సునీతని చెప్పనివ్వలేదు.


కొంచెంసేపు గడిచింది.

"సుధీర్, నన్ను క్షమించు. నిన్ను అర్థం చేసుకోలేకపోయాను. అనవసరంగా రాధని అనుమానించాను. అంటూ ఏడ్చింది.

"ఛ! ఛ! ఏడవకు, సునీతా! రాధ, కృష్ణ కలిసి ప్లాను వేశారు. నేను పరాయి స్త్రీ మోహంలో పడితే స్త్రీ సహజమైన అసూయతో నువ్వు మారతావని కృష్ణే రాధని అలా చేయించాడు. రాధ ఉంటే అలా ఫోన్ చేసేది. ఎప్పుడూ నేను, రాధ ఒంటరిగా కలుసుకోలేదు. కృష్ణ రాధ, నేను కలిసే వెళ్ళేవాళ్ళం. కృష్ణ ఆజ్ఞ రాధ పాటించింది. రాధా కృష్ణలు అభిమానమే నేటి మన కలయికకు జీవం పోసింది" అన్నాడు.

"నన్ను క్షమించావని అను, సుధీర్. ఇంకెప్పుడూ డబ్బున్న అహంతో పొరపాటు చెయ్యను" అంది. నువ్వు మారావే కానీ అంటూ సునీతని దగ్గరికి తీసుకున్నాడు. పదిసయస్సైన సునీతే అయినా, ఏదో కొత్త అనుభూతి చవి చూస్తున్నట్టు అనిపించింది సుధీర్‌కి.

ఇంతలో అనిత రాకతో ఇద్దరూ విడిపోయారు, దా అమ్మా అన్నాడు సుధీర్.



వేగం
చిత్రం— టి. ఆర్. క్రిష్ణ (పిఠాపురం)

సునీతకూడా చెయ్యి చాపింది. ఎన్నో రోజులకు తలిదండ్రుల ముద్దులకు ఉక్కిరి బిక్కిరి అయింది ఆ పసిహృదయం.

మరుసటి రోజు ఏదో కొత్త అనుభూతి కలిగించి సునీత, సుధీర్‌లకు. సాయంత్రం ఆరు గంటలకు కారు హారన్ విని కవిత బయటికి వచ్చింది.

"అమ్మా! అంకుల్, అనిత, ఆంటీ వచ్చారే" అంటూ గెంతింది. రాధాకృష్ణలు ఎదురు వెళ్ళి ఆహ్వానించారు.

సునీత సిగ్గుతో "నన్ను క్షమించు, రాధా" అంది.

"ఛ! మనలో మనకి క్షమార్పణ లేమిటి? ఇప్పుడే మబ్బుతెర తొలిగింది. ఆకాశంలా మనస్సులు నిర్మలంగా ఉన్నాయి" అంది.

రెండు కుటుంబాలు సరదాగా కబుర్లతో గడిపాయి.

సుధీర్ రాధతో— "చాలా థాంక్స్, రాధా. ఈవినింగ్ పార్కులో కలుద్దాం" అంటూ సునీతని చూశాడు కొంటెగా.

సునీత సిగ్గుతో తల వంచుకుంది.

"సునీతా, ఏమిటే అలా తమాయించుకున్నావు? కృష్ణా, నేను వెళతా పార్కుకి, అని ఎదురుదెబ్బ తియ్యక" అంది నవ్వుతూ రాధ.

సునీత, సుధీర్‌లు అనితతో బయలుదేరారు.

సునీతతో సుధీర్ ఆదర్శ దాంపత్యం వారిది అంటూ కాలేశాడు. ఆకాశం నిర్మలంగా ఉంది. మన్నటి తారురోడ్డు మీద కారు సుతారంగా వయ్యనిస్తూ వెడుతూంది హాయిగా. ★

